## హైదరాబాద్ అభివృద్ధికి

# వారే అడ్డంకి

- ఉమ్మడి ఏపిలో కాంగ్రెస్ హయాంలోనే నగర అభివృద్ధి
- హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కెటిఆర్
- నగరంలో 44 చెరువులను కబ్జా చేసిన బిఆర్ఎస్ నేతలు
- మూసీ పునరుద్దరణ, మెట్రో పొగింపులకు కిషన్‌రెడ్డి అడ్డు
- జూబ్లీహిల్స్‌లో బిజెపికి డిపాజిట్ కూడా రాదు
- ఎన్నిక ఏదైనా తానే రంగంలో ఉన్నట్లు భావిస్తా: సిఎం రేవంత్

2



www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 8, నవంబర్ 2025

పేజీలు 4

# నేటినుంచి యథావిధిగా కాలేజీలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కుదరిరన సయోధ్య
- భట్టితో సమాఖ్య ప్రతినిధుల చర్చలు
- వెంటనే బంద్ విరమిస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–నవంబర్ 7:

తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై నెలకొన్న సంక్షోభానికి తెరపడింది. ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు శుక్రవారం జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన యాజమాన్యాలు తమ సమ్మెను విరమించుకునేందుకు అంగీకరించాయి. దీంతో వేలాది మంది విద్యార్థులకు ఊరట లభించింది. అంగీకారం కుదరడంతో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు శనివారం తిరిగి తెరుచుకోనున్నాయి. శుక్రవారం సాయంత్రం కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశమై, తమకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో సుమారు రూ.1500 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ప్రస్తావించారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న భట్టి విక్రమార్క, ప్రభుత్వం తరపున కీలక హామీలతో సమస్యను సత్వరం పరిష్కరించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ.600 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. అంతేకాకుండా, మిగతా 2లో..





## శబరిమలకు ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 7:
అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. శుక్రవారం నుంచి (నవంబర్ 7) జనవరి వరకు 60 ప్రత్యేక రైళ్లను తిప్పనుంది. చర్లపల్లి, మచిలీపట్నం, నర్సాపూర్ నుంచి శబరిమల సమీప స్టేషన్ల వరకు నడుపుతుంది. శుక్రవారం నుంచి ఈ రైళ్లకు సంబంధించిన టికెట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది. చర్లపల్లి నుంచి కొల్లాం (రైలు నంబర్ 07107)- నవంబర్ 17, 24 తేదీల్లో, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో, జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరుతాయి. ఇవి మరుసటి రోజు కొల్లాం చేరుకుంటాయి. మొత్తం 10 రైళ్లను అందుబాటులో ఉంచారు. ఇవి పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. కొల్లాం నుంచి చర్లపల్లి (రైలు నంబర్ 07108)- నవంబర్ 19, 26 తేదీల్లో, డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో, జనవరి 7, 14, 21 తేదీల్లో కొల్లా నుంచి బయల్దేరుతాయి. మరుసటి రోజు చర్లపల్లి చేరుకుంటాయి. ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, గుంటూరు, పగిడిపల్లి మీదుగా వస్తాయి.

## వందేమాతరం గీతం ఆలాపనలో పోలీస్ సిబ్బంది

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 7:
రామాయంపేట మండల కేంద్రంలోని మంజీరా విద్యాలయంలో నిర్వహించిన వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమంలో రామాయంపేట ఎస్సై బాలరాజ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. వందేమాతర గీతం ఆలపించి 150 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంలో సామూహిక వందేమాతర గీతం ఆలపించారు. యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశాల రక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## వనపర్తి డీఎంహెచ్‌వో శ్రీనివాసులు బదిలీ

వనపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 7:
జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులును ప్రభుత్వం బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనకు నారాయణపేట జిల్లా వైద్య కళాశాల సివిల్ సర్జన్ ఆర్ఎంవోగా పదోన్నతి కల్పించారు. ప్రోగ్రాం అధికారి సాయినాథ్‌రెడ్డిని ఇంఛార్జ్ జిల్లా వైద్యాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## పోచారంలో పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా

మేడ్చల్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 7:
కబ్జారాయుళ్ల నుంచి పార్క్ స్థలాన్ని హైడ్రా స్వాధీనం చేసుకుంది. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి చౌదరిగూడలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక శ్రీనివాస కాలనీలో 400 గజాల పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుంచి హైడ్రా అధికారులు రక్షించారు. లే అవుట్ చేసిన సమయంలో ఈ స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. దాన్ని అభివృద్ధి చేయకపోవడంతో కొందరు తప్పుడు పత్రాలతో కబ్జా చేశారు. కాలనీవాసులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా వారి నుంచి స్పందన రాలేదు. దీంతో హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ చేపట్టారు. కబ్జాకు గురయినట్లు తేలడంతో శుక్రవారం అధికారులు పార్కులో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. హైడ్రా చర్యల పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి

- బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ అభివృద్ధికి మోకాలడ్డు
- ఉమ్మడి ఏపిలో కాంగ్రెస్ హయాంలోనే నగరాభివృద్ధి
- హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కెటిఆర్
- నగరంలో 44 చెరువులను కబ్జా చేసిన బిఆర్ఎస్ నేతలు
- మూసీ పునరుద్ధరణ, మెట్రో పొడిగింపులకు కిషన్‌రెడ్డి అడ్డు
- జూబ్లీహిల్స్‌లో బిజెపికి డిపాజిట్ కూడా రాదు
- ఎన్నిక ఏదైనా తానే రంగంలో ఉన్నట్లుగా భావిస్తా
- ఓట్లు వేసి గెలిపిస్తే నగరాభివృద్ధికి పెద్దపీట
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 7:
రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపిలో 2004-2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరని అన్నారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని అన్నారు. హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మ కుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం అని సిఎం అన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదని అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ రాదని.. రాసిపెట్టుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. బీజేపీ ఓడితే.. హిందువులంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని ఒప్పుకుంటారా.. బండి సంజయ్ దీనిని రెఫరెండంగా భావిస్తారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీ గెలవాలని కిషన్ రెడ్డికే లేదన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించండి..బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు రేవంత్. ఏ ఎన్నికనైనా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానన్నారు రేవంత్.. పార్టీ అభ్యర్థి ఉన్న చోట తాను పోటీలో ఉన్నట్లే ఫీలవుతా... కేసీఆర్ లా ఫామ్ హౌస్ లో పడుకోవాలా? అని ప్రశ్నించారు. ప్రతీ ఎన్నిక తమ ప్రభుత్వ పనితీరుకు పరీక్షేనన్నారు. అండగా ఉంటే పదేళ్లలో అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానన్నారు. సర్వేల గురించి తాను మాట్లాడనన్నారు రేవంత్.. డబ్బులిచ్చి సర్వేలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. కిషన్‌రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్‌లకు లొంగిపోయారని విమర్శించారు. హైదరాబాద్ లో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయంటే..అవి కాంగ్రెస్ తెచ్చినవేనన్నారు. హైదరాబాద్ ప్రజలు 2004 నుంచి 2014, 2014 నుంచి 2024 వరకు జరిగిన అభివృద్ధిని పోల్చి చూడాలన్నారు. కేసీఆర్ హైదరాబాద్‌కు తెచ్చిన గొప్ప వరాలు.. గంజాయి..డ్రగ్స్ అని విమర్శించారు. కేటీఆర్ హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా మార్చారని ధ్వజమెత్తారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు.

## నేటి నుంచి యథావిధిగా కాలేజీలు

(మొదటి పేజీ తరువాయి)

తక్షణమే మరో రూ.600 కోట్లు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మిగిలిన రూ.300 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విధంగా, యాజమాన్యాలు కోరిన పూర్తి బకాయిలను చెల్లించ డానికి ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ఈ కరమంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్టు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలను ఈనెల 3నుంచి బంద్ కారణంగా మూతబడ్డాయి. ప్రభుత్వంతో కాలేజీల యాజమాన్యాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు, పలువురు ఉన్నతాధికారులు చర్చల్లో పాల్గొన్నారు. బకాయిల చెల్లింపుతో ప్రస్తుత సమస్య పరిష్కారమైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో భవిష్యత్తులో ఇలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా, డిప్యూటీ సీఎం ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై సమగ్రం గా అధ్యయనం చేసి, సకాలంలో పారదర్శకంగా చెల్లిం పులు జరిగేలా కొత్త మార్గదర్శకాలను సూచించడానికి త్వరలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

# రైతులని ఇబ్బంది పెడుతున్న రైస్ మిల్లర్స్

## తడిచి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ నవంబర్7(ఫోకస్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో మొన్న వచ్చిన తుఫాన్ వలన వేల ఎకరాలలో కోతకు వచ్చిన పంట తడిసి ముద్దయిన సంగతి ప్రభుత్వానికి తెలిసినప్పటికీ రైతులంటే ఈ ప్రజా ప్రతినిధులకు ఎందుకంత చులకన రైతులను రైస్ మిల్లర్స్ ఇబ్బందులకు గురిచేస్తున్న పట్టించుకోరా అని మిర్యాలగూడ బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ అప్పులు చేసి పంటలు వేసి.తీరా కోతకు వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా నష్టపోయింది రైతులే కోతకు వచ్చిన పంట నేలరాలి నీటి పాలు అయిన సందర్భం లో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు ఈ వర్ష ప్రభావంతో రైతులపై తీరని నష్టం జరిగింది వారి ధాన్యం నేలకొరిగి ధాన్యం కోల్పోవడం మిషిన్స్ కోయలేని స్థితిలో వరి నేలరాలిపోవడం వలన రైతన్న తీవ్ర మనోవేద లో ఉన్నటువంటి సందర్భంలో. అంతో ఇంతో కోసిన వరి ధాన్యం రంగు మారింది అనే సాకుతో రైతుల ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు అండగా ఉండవలసినటువంటి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నేటికీ రైతుల రంగు మారిన ధాన్యం గురించి పట్టించుకోకుండా ఉండడం బాధాకరం తుఫాను ప్రభావంతో నష్టపోవడమే కాక ఇప్పుడు రైస్ మిల్లర్స్ ల పేరిట రైతులు అయోమయం అయ్యే సందర్భం లో ఉన్నారు రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే మాత్రం పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.మురళి యాదవ్,పూన్న రాములు, ఈశ్వరాచారి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సోమేశ్వర ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇంచార్జ్ ఈవోగా భాగం లక్ష్మీ ప్రసన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం లక్ష్మీ ప్రసన్న లింగాల ఘణపురం మండలం నవాబుపేట శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ఈవోగా విధుల్లో ఉన్నారు. ఇప్పటి వరకు పాలకుర్తి దేవాలయం ఇన్చార్జి ఈవోగా శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఈవో సల్వాది మోహన్ బాబు పని చేశారు.

# వందేమాతరం సామూహిక గీతాలాపన

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 07



మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగింది, పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఎంపీడీవో ఆఫీస్, తహసిల్దార్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్ ఏపీవో రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు గొడుగు సోమన్న, సురేందర్ , టెక్నికల్ అసిస్టెంట్ సుధగాని యాకయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు మహేందర్, స్వప్న జిపిఓఎస్ సువర్ణ. వనిత. అనూష. ప్రకాష్. భాస్కర్. బుచ్చి రామయ్య. జూనియర్ అసిస్టెంట్ రవి. రోహిత్. సర్వేయర్ స్వరూప. పాషా. ఆర్ ఐ లస్కర్. ఆపరేటర్ మధు. రికార్డ్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్బా విద్యార్థులకు పదవ తరగతి తర్వాత.? పుస్తకాలు అందజేత

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



పదవ తరగతి చదివిన తర్వాత ఉన్నత చదువులకు వెళ్లాలంటే మార్గ నిర్దేశం చేసే పదవ తరగతి తర్వాత.? అనే పుస్తకాన్ని ఎంపీడీవో పరిణిత, అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ప్రసన్నకుమార్ రెడ్డిలు ఆవిష్కరించి విద్యార్థినులకు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ప్రసన్న కుమార్ రెడ్డి తన తండ్రి స్వర్గీయ అయ్యపు రెడ్డి వె-ుమోరియల్ ఫౌండేషన్ తరపున కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పదవ తరగతి చదివే 39 మంది విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తాను కూడా పోటీ పరీక్షలలో ఎంతో శ్రమించి గ్రూప్ -1 ఉద్యోగం సాధించి పెద్దమందడి మండలానికి ఎంపీడీవో గా రావడం జరిగిందన్నారు. అలాగే స్థానికుడైన ప్రసన్న కుమార్ రెడ్డి పోటీ పరీక్షలలో పలు ఉద్యోగాలు సాధించి ఆ తర్వాత గ్రూప్ -1 ఉద్యోగం కొట్టి హైదరాబాదులో ఏసిటీఓ గా విధులు నిర్వహిస్తున్నాడని చెప్పారు. అదే స్ఫూర్తితో పేద విద్యార్థులు పోటీ పరీక్ష లో పాల్గొని మంచి ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో పదవ తరగతి తర్వాత.? కానీ పుస్తకాన్ని ముద్రించి విద్యార్థులకు ఇవ్వడం చాలా సంతోషదాయకం అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రజానాట్య మండలి మాడుగులపల్లి,వేములపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

మాడుగులపల్లి,వేములపల్లి నవంబర్7(ఫోకస్ న్యూస్)




ప్రజానాట్య మండలి నూతన కమిటీని మండల కేంద్రంలో ఎన్నుకోవడం జరిగింది ఈ నూతన కమిటీలోవేములపల్లి, మాడుగులపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులుగా వేములపల్లి మండల కార్యదర్శిగా బొల్లెద్దు కరుణార్ అధ్యక్షులుగా ఇట్టమల్ల లక్ష్మణ్,మాడుగులపల్లి మండల కార్యదర్శిగా పందిరి దేవదానం మండల అధ్యక్షురాలుగా భూపతి శైలజను మహాసభలో ఎన్నుకున్నారు వీరితో పాటు రెండు మండలాలకు 25 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది

# బోయిని వారి పెళ్లి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 7

సంగారెడ్డి నియోజక వర్గంలోని కంకోల్ గ్రామంలోని అభి షేక్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన బోయిని పెద్ద అంజమ్మ, క్రీ. శే. బోయిని పెద్ద లక్ష్మయ్య సూరారం గారి కుమారుడైన నరేష్-స్వాతిల వివాహ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు తన అనుచరగళంతో వెళ్లి వధూ వరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో చెల్మెడ మాజీ సర్పంచ్ గాడిఖానా విజయ్ భాస్కర్, తాలెల్మ రాము, బోయిని శ్రీనివాస్, ఈశ్వరయ్య, లక్ష్మయ్య, యాదయ్య, శేఖర్, మల్లేశం, సురేష్, బండి రాజు, రాగం అనిల్, పరమేష్, సోమ శంకర్, మొదలగు వారు పాల్గొన్నారు.

# అమ్మపల్లి పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు ఏర్పాటు

### -ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన అమ్మపల్లి గ్రామస్తులు

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

మండల పరిధిలోని అమ్మపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎమ్మెల్యే మేఘ రెడ్డి సహకారంతో 25 డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ బోర్డులను ఏర్పాటు చేసినట్లు గ్రామ-స్తులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు కార్పొరేట్ తరహాలో వసతులు ఉండేలా ఎమ్మెల్యే మెజారిటీ ప్రత్యేక దృష్టి నిలిపి బెంచీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పెద్దవంగర మండలాలలో పలు గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలు ప్రారంభం

## రైతన్నలకు అండగా సర్కార్

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 07

మండలంలోని పలు గ్రామాలలో రైతులకు అండగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ ఏపీఎం ఎండీ పాషా శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో వడ్డెకొత్తపల్లి, పోచంపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడారు.. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందకుండా, నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.

"ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చూస్తాం. రైతులు ఎక్కడా ఇబ్బందులు పడకుండా, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, బండారి వెంకన్న, సీసీలు సుధాకర్, సుజాత, ఉమా, కంప్యూటర్ ఆపరేటర్ నూకల అనిల్, రవి, నిర్మల, సోమన్న, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ చదివి.. ఎం.డి అని మోసం చేస్తే

## చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్



తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 07

ఎంబిబిఎస్ చదివి ఎం.డి అని ప్రజలను ఎవరైనా వైద్యులు తప్పుధోవ పట్టిస్తే వారికి చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవు అని వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం తన సిబ్బందితో తొర్రూరు పట్టణంలోని అమ్మ హాస్పిటల్, తొర్రూరు ఇమేజ్ సెంటర్,సాయి అమృత,వేంకటేశ్వర నర్సింగ్ హోమ్,నోద హాస్పిటల్స్ లను నోద హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ రవి రాథోడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని,అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. పనిచేసే సిబ్బందుల వివరాలను, అర్హత సర్టిఫికెట్ లను ఆసుపత్రులలో ఉంచుకోవాలన్నారు. ఒకవేళ సిబ్బంది,డాక్టర్ లను కానీ మార్చినట్లఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో వివరాలను తెలపాలన్నారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేరుకొన్నారు.విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడధని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, సరియైన విధంగా పూర్తిచేయాలని అదేవిధంగా వాటిని ప్రతిరోజూ పి .సి .పి .ఎన్ .డి .పి వెబ్సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించిన వారిపై పిసిపి ఎన్డిటి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.ఈ తనిఖీలలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్,హెచ్ ఈ ఓ కె.ఎల్. ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యం పై ఆసక్తి ంపొందించుకోవాలి



వ్యాయామంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు.వేకువ జామునే జిమ్ సాధన చేయడం ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుం దన్నారు. పట్టణ ప్రాంతాలకే పరిమితమైన జిమ్ సెంటర్లు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం ఆహ్వానించదగిందన్నారు. ప్రజలకు ఆరోగ్యం పై ఆసక్తి పెరిగిందని, ఆరోగ్యకర జీవనశైలికి జిమ్ ఉపయుక్తంగా మారుతుందన్నారు.

ఒంట్లో ఉండే కేలరీలు అవసరం మేరకు కరగాలంటే, కండరాలు దృఢంగా మారాలంటే తప్పనిసరిగా జిమ్ చేయాలన్నారు. జిమ్ నిర్వా హకులు రావుల వెంకట్ ను అభినం దించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఎస్ఐ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, డాక్టర్ నరేష్,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ మహేష్, రావుల రాములు,రాకేష్ ఎనమాల,షాహిద్,ఉమర్, ప్రశాంత్, కళ్యాణ్, పాషా,భాస్కర్ చారి,మధు చరణ్, కృష్ణ భగవాన్, రాజు,రఫీ పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవనశైలికి జిమ్ ఉపయోగకరం .


## ఎస్సై ఉపేందర్

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 07

ప్రజలు ఆరోగ్యం పై ఆసక్తి పెంపొందించుకోవాలి, ఆరోగ్యకర జీవనశైలికి జిమ్ ఉపయోగకరం అని ఎస్సై ఉపేందర్ తెలిపారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరాం హైటెక్ మల్టీ మెన్ ఉమెన్ జిమ్ సెంటర్ ను శుక్రవారం ఎస్ఐ ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... ఆరోగ్యమే మహాభాగ్యమని, శారీరక



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 07

శుక్రవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామ మాజీ సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య చిన్న కుమాడి వి ఆర్ గార్డెన్ కిష్టపురం లో వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు గ్రామ అధ్యక్షులు గద్దల రమేష్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ షర్బుద్దీన్ మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు వేణు సాగర్ నీలం సాంబయ్య. ఓరుగంటి మైపాల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు